
మాడుగుల తహసీల్దార్ కార్యాలయంలో డీటీ లక్ష్మణరావుకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి


ర్యాలీలో వైఎస్సార్‌సీపీ మహిళా రాష్ట్ర ప్రధానకార్యదర్శి అనురాధ కె.కోటపాడు, దేవరాపల్లి, చీడికాడ మండలాల నాయకులు


చోడవరంలో సీఐకి వినతిపత్రం ఇస్తున్న పార్టీ అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్టీ కార్యకర్తలు


మాకవరపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కె.అగ్రహారం నుంచి ర్యాలీకి బయలుదేరిన కార్యకర్తలు


నర్సీపట్నంలో ర్యాలీకి అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలు

ఏడాది పాలన నయవంచన

గత ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోను ఎంతో పవిత్రంగా భావించి నిబద్ధతతో పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా అమలు చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తే... సూపర్‌సిక్స్ పేరిట అలవికాని హామీలతో ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఈ నేపథ్యంలో కూటమి అధికారంలోకి వచ్చిన జూన్ 4న వెన్నుపోటు దినంగా ప్రకటిస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి జనం నుంచి భారీ స్పందన వచ్చింది. హామీల అమలు కోరుతూ జనం పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు.

- ఏడాదంతా మోసం, నయవంచన
- ప్రజలకిచ్చిన హామీలకు వెన్నుపోటు
- ధ్వజమెత్తిన మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, గణేష్
- వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలు
- సూపర్ సిక్స్ హామీల అమలుకు డిమాండ్
- చోడవరం, మాడుగుల, నర్సీపట్నంలో భారీగా నిరసన ర్యాలీలు
- ప్రజల నుంచి విశేష స్పందన

మాడుగుల : కూటమి హామీలు ఏడాది గడచినా సరే అమలు కాలేదని, ప్రజలను మభ్యపెట్టడానికి హామీలు ఇచ్చి ఏడాది గడచినా అమలు కాకపోవడంతో ప్రజలు మోసపోయారని మాజీ డిప్యూటీ సీఎం


బుచ్చెయ్యపేట నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


వడ్డాదిలో కార్లకు కట్టిన వైఎస్సార్‌సీపీ జెండాలను తీయిస్తున్న పోలీసులు

బూడి ముత్యాలనాయుడు అన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో బుధవారం నియోజక వర్గ స్థాయిలో నాలుగు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఏర్పాటు చేసిన వెన్నుపోటు దినం నిరసనలో పాల్గొని మాట్లాడారు. సూపర్ సిక్స్‌లో భాగంగా 18 నుంచి 60 ఏళ్లలోపున్న మహిళలకు ప్రతినెలా రూ.1500, వసతి దీవన, విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వారికి 50 ఏళ్లు దాటిన పురుషులకు రూ.4వేలు పింఛను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని కూటమి నేతలు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అయితే అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. దీంతో ఇపుడు ప్రజలు రోడ్డుమీదకు వచ్చారని అన్నారు. కూటమి పాలనలో రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, మహిళలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందక తీవ్రంగా నష్టపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రమాణికంగా తీసుకుని పార్టీలకు అతీతంగా ఇచ్చిన మాట ప్రకారం, పథకాలు అందజేశారని గుర్తు చేశారు. వక్ర బుద్ధితో, మోసాలతో పాలించే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది మూడు పార్టీల కూటమి ప్రభుత్వమే అని అభివర్ణించారు. అంతకుముందు బస్టాండ్‌లో దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి సూపర్ సిక్స్ అమలు చేయాలన్న నినాదాలతో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడ డీటీ లక్ష్మణరావుకు వినతి పత్రం అందజేశారు. నాలుగు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో మాడుగుల వీధులన్నీ కిక్కిరిసి పోయాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్లె అనురాధ, నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు, తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, కురుస జయమ్మ, రెడ్డి జగన్‌మోహన్, చింతల బుల్లి లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, వేమవరపు రామధర్మజ, గొల్లవిల్లి రాజబాబు, రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీలు కిముడు రమణమ్మ, కర్రి సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు శేనాపతి కొండలరావు, సీడీసీ చైర్మన్ సుంకరి శ్రీనువాసరావు, వైస్ ఎంపీపీలు పొలిమేర విజయలక్ష్మి, కొత్తపల్లి శ్రీనివాస్, మాడుగుల పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, చీడికాడ మండల వైస్ ఎంపీపీలు ధర్మిశెట్టి స్వాతి కొండబాబు, చిన్నమ్మలు, పరవాడ సంహాచలంనాయుడు, కిల్లన శ్రీనివాసరావు, దాడి జగన్, పోతల వెంకటరావు, కర్రి సూరినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కాళ్లరాము, కాళ్ల అప్పల నాయుడు, కర్రి గణేష్, కోరుకొండ చెల్లం నాయుడు, పడాల అప్పల నాయుడు, యన్నంశెట్టి వెంకట రమణ, పర్రే రామునాయుడు, బొద్దపు భాస్కరరావు, శ్రీనాదు జగ్గారావు, ఎస్.నారాయణ రావు, కొసిరెడ్డి క్రిష్ణమూర్తి, సోలం రమేష్, అల్లంగి సంజీవరావు, పెచ్చేటి కొండలరావు, కాతా రమణ, బొద్దపు ఆదినారాయణ పాల్గొన్నారు.

కదంతొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మాడుగుల : మాడుగులలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం ర్యాలీకి నాలుగు మండలాల నుంచి వేలాదిగ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చారు. ర్యాలీలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్లె అనురాధ, ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాదు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కాళ్ల అప్పల నాయుడు, రాము, జామి రమణబాబు, పొలిమేర చిన్నారావు, ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు, షేక్ ఉన్నీసా, పుట్టాముర‌ళి, శ్రీనాదు జగ్గారావు, పడాల అప్పలనాయుడు, ముమ్మిన రమణబాబు, బొద్దపు భాస్కరరావు, తాళ్లపురెడ్డి రాంబాబు, కొసిరెడ్డి కృష్ణమూర్తి, నేమాల గురువునాయుడు, కర్రి గణేష్, గోకేడ అప్పల నాయుడు, తలారి అప్పారావు, జాజుల ఈశ్వరరావు, అల్లంగి సంజీవరావు, లలితా నాయుడు, కె.వి.రమణ, మజ్జి శంకరరావు, కరణం రాము, పుట్టాముర‌ళి, గొల్లవిల్లి సోమునాయుడు, రొంగలి సూర్యనారాయణ, గొర్రుపోటు వెంకటరావు పాల్గొన్నారు.

అడుగడుగునా ఆంక్షలు...

బుచ్చెయ్యపేట : వెన్నుపోటు పొడవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మించిన వ్యక్తి మరొకరు ఉండరని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె అచ్చింనాయుడు,జడ్పీటీసీ దొండా రాంబాబులు తెలిపారు. బుధవారం వెన్నుపోటు దినం సందర్భంగా చోడవరంలో జరిగే ర్యాలీలో పాల్గొనడానికి వడ్డాదిలో భారీగా జన సమీకరణ చేసి తరలివెళ్లారు. చోడవరంలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నేతలకు పోలీసులు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. వాహనాలకు కట్టిన వైఎస్సార్‌సీపీ జెండాలను బలవంతంగా తొలగించారు. వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి,డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,ముఖ్య నేతలు జోగా కొండబాబు, ఎల్లపు విజయ్ కుమార్, గోపిశెట్టి శ్రీను,పెదిరెడ్ల మాణిక్యం,సుంకరి శ్రీను,గాంధీ,గొల్లవిల్లి సత్యనారాయణ,బొట్టా శ్రీను నిరసనలో పాల్గొన్నారు.


మాడుగుల బస్టాండ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి తదితరులు

దేవరాపల్లి : మాడుగులలో జరిగిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి దేవరాపల్లి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీ సింహాచలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరదపురెడ్డి లలితానాయుడు, ఆర్‌టీఐ వింగ్ జిల్లా అధ్యక్షుడు రమణ, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గొర్రుపోటు రమాదేవి, సర్పంచ్‌లు చింతల సత్య వెంకటరమణ, నాగిరెడ్డి శతారినాయుడు, రెడ్డి సూర్యనారాయణ, రొంగలి వెంకటరావు, గూడెపు రాము, దాసరి సంతోష్‌కుమార్, ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు, ఎంపీటీసీ పోతల వెంకటరావు, బండారు దేముడునాయుడు, వంటాకు శ్రీను, బొడ్డు అప్పారావు, రుత్తల రాంబాబు, చింతు రాము పాల్గొన్నారు.

కె.కోటపాడు : మాడుగులలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి కె.కోటపాడు నుండి బుధవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ ఆధ్వర్యంలో మండలం నుంచిసుమారు 500 మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కె.కోటపాడు నుంచి ర్యాలీగా వెళ్లారు. వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, పలు గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు అప్పాజి, పైడితల్లమ్మ, దొరబాబు, బండారు దేముళ్లు, పల్లా రాజేష్, దేవీలత, పైడంనాయుడు, ఏటుకూరి రాజేష్, గంతకర్ల సతీష్, ద్వారపూడి శ్రీను, శంకరరావు, శ్రీకాంత్ శ్రీను, సాయిప్రసాద్, సందీప్, కృష్ణారావు పాల్గొన్నారు.

గొలుగొండ: నర్సీపట్నంలో కూటమి ప్రభుత్వంకు వ్యతిరేకంగా వెన్నుపోటు దినం కార్యక్రమంకు మండలం నుండి భారీగా వైఎస్సార్‌సీపీ నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చీడిగమ్మల పరిధిలో జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. ఏఎల్‌పురం పరిధి నుంచి జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపీటీసీ బుల్లిప్రసాద్, శివ ఆధ్వర్యంలో ర్యాలీకి తరలివెళ్లారు.

చీడికాడ: మాడుగులలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వెన్నుపోటుదినం నిరసన కార్యక్రమానికి మండలం నుంచి పార్టీ ప్రజా ప్రతినిధులు, పాలసొసైటీ అధ్యక్షులు, సహకార సంఘాల మాజీ అధ్యక్షులు తరలి వెళ్లారు. ఎంపీపీ జయమ్మ నారాయణమూర్తి, సీడీసీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రాజుబాబు నేతృత్వంలో పార్టీశ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని మాజీ డిప్యూటీ సియమ్ బూడి ముత్యాలునాయుడు పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అప్పలరాజుపురం సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు పాల్గొన్నారు.

నాతవరం: నర్సీపట్నంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అధ్వర్యంలో బుధవారం నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని నాతవరం మండలం నుంచి అధిక సంఖ్య విచ్చేసారు. పోలీసులు అటంకాలు కలిగించినప్పటికి నిరసన కార్యక్రమానికి ఆటోలు ద్విచక్ర వాహనాలపై తరలి వెళ్లారు.

మాకవరపాలెం: కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా నర్సీపట్నంలో చేపట్టిన వెన్నుపోటు దినం ర్యాలీకి మండలం నుంచి కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. చంద్రయ్యపాలెం వద్ద నర్సీపట్నం వెళ్లే ఆటోలకు కట్టిన జెండాలను పోలీసులు తొలగించడమేగాక అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిటికెల రమణ, మాజీ అధ్యక్షుడు వాసు, సీనియర్ నాయకులు యర్రాపాత్రుడు, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, భద్రాచలం, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రోలుగుంట: చోడవరంలో జరిగిన నిరసన కార్యక్రమానికి మండలం నుంచి ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ పిలుపు మేరకు బుధవారం పార్టీ జెండాలతో బయలుదేరారు. ర్యాలీని ఎంపీపీ ప్రారంభించారు.


మాడుగులలో జరిగిన వెన్నుపోటు దినం ర్యాలీకి తరలి వెళ్లిన నాయకులు


చోడవరంలో వెన్నుపోటు నిరసన ర్యాలీకి రోలుగుంట నుంచి తరలి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


దేవరాపల్లి మండలం నుంచి తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

నర్సీపట్నంలో రెడ్ బుక్ రాజ్యాంగం

- వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం
- మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంపై వైఎస్సార్‌సీపీ చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని భగ్నం చేసేందుకు కూటమి నేతలు పోలీసులతో ఎక్కడికక్కడ అవంతరాలు సృష్టించారు. బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరించిన పోలీసులు శాంతియుత ర్యాలీని సైతం భగ్నం చేసేందుకు వాహన తనిఖీల పేరుతో కేసులు పెట్టినా ఏమాత్రం లెక్క చేయకుండా నాయకులు, కార్యకర్తలు వేలాదిగా ర్యాలీకి తరలివచ్చారు. మహిళలు ర్యాలీలో కదం తొక్కారు. మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ సీబీఎం కాంపౌండ్ నుంచి కృష్ణాబజార్, అబిద్‌సెంటర్, ఆర్డీవో కార్యాలయం మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో దౌర్జన్యాలు, హత్యలు, హత్యాయత్నాలు, ఇళ్లు కూల్చివేయడం వంటి సంఘటనలకు పాల్పడ్డారన్నారు. రెడ్ బుక్ రాజకీయాలు చేయండి, మరో నాలుగేళ్లలో జగనన్న సీఎం అయిన తరువాత వంద రెట్లకు పైగా వడ్డీతో చెల్లిస్తామని కూటమి నాయకులను హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. రైతులను మా ప్రభుత్వం రూ.13500 ఇచ్చి ఆదుకుంటే ఈ ప్రభుత్వం మొండి చేయిచూపిందని, నియోజకవర్గంలో 42 వేల మంది రైతులకు రూ.20 వేలు చొప్పున రూ.84 కోట్లు చెల్లించాలని అన్నారు. ఏడాదికి గ్యాస్ సిలిండర్లు మూడు ఇస్తామని ఒక సిలిండర్‌తో సరిపెట్టారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని, మహాశక్తి పథకం ద్వారా ఆడపడుచులను ఆదుకుంటానని చెప్పి చంద్రబాబు మోసగించారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 90 వేలమంది మహిళలకు రూ.162 కోట్లు చెల్లించాలన్నారు. 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీలకు పింఛన్లు ఇస్తామని చెప్పి వంచించారన్నారు. అనంతరం ఆర్డీవో లేకపోవడంతో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఆశాజ్యోతికి మాజీ ఎమ్మెల్యే గణేష్, పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతలకాయల సన్యాసిపాత్రుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తల యర్రాపాత్రుడు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు చింతకాయల దొర, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షులు ఏకా శివ, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, మణికుమారి, సాగిన లక్ష్మణమూర్తి, రత్తల సర్వేశ్వరరావు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు శానపతి వెంకటరత్నం, నాగేశ్వరరావు, చిటికెల రమణ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే గణేష్, పార్టీ శ్రేణులు

అవినీతి, దోపిడీ కూటమి ధ్యేయం

- హామీలు గాలికొదిలేసిన ప్రభుత్వం
- కరణం ధర్మశ్రీ ధ్వజం

చోడవరం : కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలం పూర్తయినా వారి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలేవీ నెరవేర్చకపోవడంతో వైఎస్సార్‌సీపీ చేపట్టిన 'వెన్నుపోటు దినం' ఆందోళనకు భారీ స్పందన వచ్చింది. చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాల నుంచి వందలాది మంది వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి ధర్మశ్రీ, క్రిష్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీతోపాటు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు అంతా కలిసి ర్యాలీగా బయలుదేరారు. కార్యాలయం నుంచి కొత్తూరు జంక్షన్ తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, జాన్‌వెస్లీతో పాటు పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని, ప్రజలను నమ్మించి మోసం చేసిందని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. అక్కడ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు వచ్చి అక్కడ సీఐ అప్పలరాజుకు వినతిపత్రం ఇచ్చారు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబు, కూటమి నాయకులపై 420 కేసు పెట్టాలని ధర్మశ్రీ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతేడాది జూన్ 4న కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందని, ఈ ఏడాదికాలంలో హామీలేవీ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వదిలేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మెయిన్‌రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు చేయకుండా వదిలేశారని, అధికారంలోకి వస్తే చేయించేస్తామని చెప్పిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇప్పుడు ఏమయ్యారని ధర్మశ్రీ ప్రశ్నించారు. క్వారీల దగ్గర అదనపు వసూళ్లు చేయడం, ఇసుక గ్రావెల్ అక్రమ తవ్వకాలు చేయడం, దోపిడీకి కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు తెరతీశారని ధర్మశ్రీ ఆరోపించారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీని, రైతులను ఆదుకుంటామని చెప్పిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీ ఒక్కపైసా కూడా ఇప్పటి వరకూ గ్రాంటు తేలేదన్నారు. ఆందోళనలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు, జెడ్పీటీసీలు, మారిశెట్టి విజయశ్రీకాంత్, దొండారాంబాబు, తలారి ఆదిమూర్తి, పోతల లక్ష్మీశ్రీనివాస్, ఎంపీపీలు గాడి కాసు అప్పారావు, పైల రాజు, యర్రంశెట్టి శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు దొడ్డి వెంకట్రావు, ముక్కా మహాలక్ష్మినాయుడు, అచ్చెంనాయుడు, జగ్గారావు, గుమ్మడు సత్యదేవ, దొండా నారాయణమూర్తి, కోవెల జనార్ధన్, పందల దేవ, బొగ్గుశ్యామల, ఓరుగంటి నెహ్రూ, గూనూరు రాజు, సోమునాయుడు, నర్సింగరావు, గాడి అప్పారావు, అల్లాడ భవానీ పాల్గొన్నారు.


చోడవరంలో ర్యాలీ చేస్తున్న ధర్మశ్రీ, జాన్‌వెస్లీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు


కె.కోటపాడు నుంచి ర్యాలీకి తరలివెళ్లిన ఎంపీపీ జగన్‌మోహన్, నాయకులు


ఏఎల్‌పురం నుంచి ర్యాలీకి తరలిన జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు సుజాత, పార్టీ శ్రేణులు


గొలుగొండలో ర్యాలీకి తరలి వెళుతున్న పార్టీ కార్యకర్తలు


అప్పలరాజుపురం చెరకు కాటా వద్ద ర్యాలీని ప్రారంభిస్తున్న ముత్యాలునాయుడు


నాతవరం మండలం నుంచి నిరసన కార్యక్రమానికి వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు


మాకవరపాలెం నుంచి ఎంపీపీ ఆధ్వర్యంలో తరలిన కార్యకర్తలు

త్వరలో ఖరీఫ్ వరి విత్తనాల పంపిణీ

దేవరాపల్లి : మండలంలోని రైతు సేవా కేంద్రాలకు ఖరీఫ్ వరి విత్తనాలు చేరుకుంటున్నాయి. రైవాడ రైతు సేవా కేంద్రానికి బుధవారం విత్తనాలు అందుబాటులోకి రావడంతో స్థానిక వ్యవసాయ సిబ్బంది భద్రపరిచారు. మండలంలోని రైతులకు 1513 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరమని ఇండెంట్ రూపొందించామని మండల వ్యవసాయ అధికారి ఎల్.వై. కాంతమ్మ తెలిపారు. మండలంలోని 20 రైతు సేవా కేంద్రాలకుగాను ప్రస్తుతం 15 రైతు సేవా కేంద్రాలకు విత్తనాలు వచ్చాయన్నారు. కేజీ విత్తనాలకు ప్రభుత్వం రూ.10 చొప్పున రాయితీ ఇస్తుందన్నారు. అన్ని ఆర్ఎస్‌కేలలో పూర్తి స్థాయిలో విత్తనాలు అందుబాటులోకి రాగానే విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ వరి అంచనా సాగు విస్తీర్ణం 9వేల ఎకరాలు కాగా, ఇందుకు 460 ఎకరాల్లో వరినారు రైతులు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

గండిమారమ్మ అమ్మవారి జాతర నేడు

దేవరాపల్లి : నాగయ్యపేట గ్రామ ప్రజల ఆరాధ్య దైవం గండిమారమ్మ పండగను గురువారం అతి వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు 25 సంవత్సరాల తర్వాత పండుగ నిర్వహిస్తుండడంతో గ్రామంలోని ఇళ్లన్నీ బంధుమిత్రులతో కళకళలాడుతున్నాయి. గురువారం తెల్లవార జాము నుండి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ పరిసరాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమ్మవారి ఆలయంతో పాటు అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

టీబీ వ్యాధిగ్రస్తులపై ఇంటింటి సర్వే

కె.కోటపాడు : ఆర్.వై.అగ్రహారం గ్రామంలో బుధవారం టి.బి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో బాగంగా ఇంటింటి సర్వేను నిర్వహించారు. 2027 నాటికి టీబీ రహిత గ్రామాలుగా గుర్తింపబడేందుకు వ్యాధి లక్షణాలు గల వారిని ముందస్తుగా గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించే చర్యలను తీసుకుంటున్నట్లు లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి శైలజ అన్నారు. వారం రోజులకు పైబడి దగ్గు తగ్గకపోతే కఫం పరీక్షను పీహెచ్‌సీలలో ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

యోగాంధ్ర కార్యక్రమంపై నిర్లక్ష్యం వద్దు


రామన్నపాలెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో యోగసనాలపై శిక్షణ

నాతవరం : యోగా చేయడం వలన ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉంటారని మండల ప్రత్యేకాధికారి వి.నాగశిరీష అన్నారు. సరుగుడు పంచాయతీ శివారు రామన్నపాలెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో యోగాసనాలు వేయించారు. పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన పద్ధతులతో అధిక దిగుబడులు

మాకవరపాలెం: పంటలసాగులో నూతన పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ప్రసాదరావు, శ్రీకాంతగౌడ రైతులకు సూచించారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామన్నపాలెం, చింతలూరులో బుధవారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏఈవో శేషునాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియాను నిర్మూలిద్దాం

బుచ్చెయ్యపేట : మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వడ్డాది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి తాటిపర్తి రమ్య తెలిపారు. బుధవారం మలేరియా వ్యాధి విజృంభణ, వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వడ్డాదిలో పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా జ్వరం ఎక్కువగా దోమపోటు వల్ల వస్తుందన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోతుల్లోను,మంచినీటి బోర్లు వద్ద గోతుల్లో,ఇంటి వద్ద గోళాలు, కుండల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

మురుగునీరు నిల్వ లేకుండా చూడాలి


చౌడువాడలో అవగాహన ర్యాలీలో వైద్యాధికారి నిర్మల

కె.కోటపాడు : గ్రామాల్లో మురుగునీటి నిల్వలను ఎక్కువ రోజుల కొలది ఉండకుండా వాటిని తొలగించే భాద్యతను అందరూ తీసుకోవాలని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల అన్నారు. మలేరియా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమలను అరికడితే మలేరియా వ్యాధి బారిన పడకుండా ఉంటారని అన్నారు.